ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

బుధవారం,
ఏప్రిల్ 2, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం: సీఎం చంద్రబాబు

బాపట్ల జిల్లాలో చంద్రబాబు పర్యటన

పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ

ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు పేదల సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన చంద్రబాబు అనంతరం ప్రజా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఇప్పుడు తాను ఇస్తున్న ఫించన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం అని అన్నారు. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని, కానీ నేను ఒక నెల పింఛను తీసుకోకపోతే రెండవ లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చానని వివరించారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోనివారు 93,300 మంది ఉన్నారని వెల్లడించారు. డబ్బు మిగుల్చుకోవాలనుకుంటే నెలకు రూ.76 కోట్లు మిగులుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు అండగా ఉండాలని నెలకు అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటిన్నర లక్షల కుటుంబాలకు గాను 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సగటున రెండున్నర కుటుంబాలకు పింఛను

(మిగతా 2వ పేజీలో)

## హెచ్‌సియూ భూ వివాదంపై
# ప్రభుత్వం దృష్టి

మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష.. విపక్షాల విమర్శలకు సమాధానం

బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం

మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఏప్రిల్1: హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్‌ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని

(మిగతా 2వ పేజీలో)



## హెచ్‌సియూ భూ వివాదంపై
# ప్రభుత్వం దృష్టి

మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష

విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం

బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం

మీడియా సమావేశంలో మంత్రులు భట్టి. శ్రీధర్ బాబు

హైదరాబాద్: హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే

మిగతా 2లో

## లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను

హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు

ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్: హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు

మిగతా 2లో



## మయన్మార్‌లో కొనసాగుతున్న
# సహాయక చర్యలు

2,719 మంది మృత్యువాత.. 441 మంది గల్లంతు

న్యూఢిల్లీ: మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూపెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ అపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్ది మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని

మిగతా 2లో

## హెచ్‌సీయూ భూముల్లో
# కాంగ్రెస్ విధ్వంసం

ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి

చదును పేరుతో కోర్టు ధిక్కారణ

భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట

కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని

మిగతా 2లో



# పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..

రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం

ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన

కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం


హైదరాబాద్: అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి..

మిగతా 2లో

# శ్రీ శ్రీ శంకరానంద స్వామిని దర్శించుకుని యాదాద్రి ఉగాది పంచాంగం లడ్డూల అందజేత

## శ్రీ శ్రీ శంకరానందస్వామి కులమతాలకతీతంగా సేవలు చేయడం హర్షనీయం

## మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : శ్రీశ్రీ శంకరానంద స్వామి మహిమలను కుల మతాలకతీతంగా తన సేవలను గుర్తించి, మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి పంచాంగ పత్రాన్ని, స్వామివారి లడ్డు ప్రసాదాన్ని తీసుకువచ్చి శ్రీశ్రీ శంకరనంద స్వామికి అందజేశారు. తన ఆశీర్వాదాలు తీసుకొని శ్రీ శ్రీ శంకరానంద స్వామి సేవలను కొనియాడారు. ఎండి రహీం షరీఫ్, ఈ సందర్భంగా రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ శ్రీశ్రీ శంకరానంద స్వామి మహిమలు, తన సేవలు కులమతాలకతీతంగా ఉండడం హర్షనీయం అని అన్నారు. శ్రీ శ్రీ శంకరనంద స్వామి సేవలు, మహిమలు,తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి విస్తరించాయని, సంస్థాన్ నారాయణపురం లోని గుడిగుడ్డ క్షేత్రం అద్భుత క్షేత్రంగా నిలుస్తుందని తెలిపారు. శ్రీ శ్రీ శంకరానంద స్వామి కి భక్తులు లక్షలలో ఉన్నారని వారి క్షేమాలు, వారి ఆరోగ్యాలు, వారి వ్యాపారాలకు శ్రీ శ్రీ శంకరానంద స్వామి నిత్యం హెూమాలు పూజలు నిర్వహిస్తారని తెలిపారు, ఈరోజు స్వామి శంకరానంద స్వామిని కలవడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రైమ్ షరీఫ్

# హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్శిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటు-ంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటు-న్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

**మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..**

**రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం**

**ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన**

**కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం**



హైదరాబాద్, మార్చి31 : అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగు తున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## విదేశీ యువతిపై అత్యాచారం దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్, ఏపిల్1 : రాష్ట్రంలో అత్యాచారాలు బాగాపెరిగిపోతున్నాయి. ఏదోవిధంగా యువతులను నమ్మిస్తున్న యువకులు దారుణాలకు ఒడిగడుతున్నారు. మొన్న ఓ ఆలయానికి వెళ్లిన యువతిని సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానిని మరువకముందే హైదరాబాద్ శివారులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ముగ్గురు యువకులు కార్‌లో ఎక్కించుకున్నారు. అనంతరం మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆ జర్మనీ యువతి పహాడీ షరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. మీర్‌పేట్ దగ్గర లిఫ్ట్ ఇస్తామని చెప్పి వాళ్లు కార్ ఎక్కించుకున్నట్టు ఆమె కంప్లైంట్లో వివరించింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. బాధితురాలు విదేశీ యువతి కావడంతో కేసును మరింత సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షల కోసం హాస్పటల్‌కు తరలించారు పోలీసులు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట, మార్చి31 : అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. నేటినుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు



# రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న అనిల్ యాదవ్

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ పాశ్ కాలనీ మసీదు దగ్గర రంజాన్ పండుగ సందర్భంగా జరిగిన ముస్లిం ప్రత్యేక ప్రార్థనలలో మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ముస్లిం సోదరులు మహ్మద్ ఆలీ, గుంషావళి, పాషా, మొహిద్ , మెట్రో వాటర్ మెన్ భీమరాజు బిక్షపతి , ముస్లిం చిన్నారులు పాల్గొన్నారు.



## ప్రముఖ వ్యాపారవేత్త తూర్పునూరి వెంకటేష్ గౌడ్ నవనీత దంపతుల 25వ కళ్యాణం వార్షికోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 01 : చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పంచాయతిలో ఆందోల్ మైసమ్మ టెంపుల్ దగ్గర ఉన్న ఫంక్షన్ లో ప్రముఖ వ్యాపారవేత్త తూర్పునూరి వెంకటేష్, నవనీత 25వ పెళ్లిరోజు అంగరంగ వైభవం నిర్వహించడం జరిగింది. ప్రముఖ వ్యాపారవేత్తలు అందరూ నవ దంపతులను మనస్ఫూర్తిగా దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుర్కంటి రామి రెడ్డి, తూర్పునూరి మల్లేష్ గౌడ్,ఉప్మాగుల రమేష్, ముప్పిడి పాండు, తూర్పునూరి శీను గౌడ్, తూర్పునూరి శ్రీశైలం గౌడ్, ఈశ్వర్ గౌడ్, బాలరాజు గౌడ్, బాలకృష్ణ గౌడ్, లింగస్వామి గౌడ్, నల్ల బాలయ్య యాదవ్, చిన్న బాలయ్య యాదవ్, తూర్పునూరి రవి గౌడ్, సాయిగౌడ్, మల్లేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

న్యూఢిల్లీ,ఏప్రిల్1: నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరుగనున్న నేపథ్యంలో నిర్వహించిన బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బావిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు బుధవారంనాడు పార్లమెంటు-ముందుకు రాబోతున్న తరుణంలో.. బిజెపి తన ఎంపిలకు విప్ జారీచేసింది. ఈ బిల్లుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఉభయ సభల ఆమోదం లభించేలా చూసేందుకు అధికార పార్టీ పట్టుదలగా ఉంది. పలు కారణాలతో విపక్షాలు విభేదిస్తున్న క్రమంలో బిల్లును ఈనెల 2న లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. స్పీకర్ దీనిపై చర్చకు 8 గంటలు కేటాయించాలని నిర్ణయించారు. అనంతరం ఓటింగ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా బుధవారంనాడు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని, రోజంతా ఉండాలని, ప్రభుత్వ వైఖరికి బాసటగా నిలడాలని పార్టీ ఎంపీలను బీజేపీ కోరింది. కాగా, వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి బీజేపీ మంగళవారంనాడు పిలుపునిచ్చారు. బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించాలని బీఏసీలో నిర్ణయించారు. అయితే 12 గంటల సేపు చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. వక్ఫ్ సవరణ బిల్లు-2024ను బుధవారంనాడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో ప్రవేశపెడతారని, దీనిపై 8 గంటలసేపు చర్చ జరపాలని బీఏసీ సమావేశం నిర్ణయించిందని, అవసరాన్ని బట్టి సమయం పొడిగించే వీలుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభలో చర్చను తాము కోరుకుంటున్నామని, ప్రతి రాజకీయ పార్టీకి తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంటుందని, సవరణ బిల్లుపై ఏ పార్టీ ఎలాంటి వైఖరి తీసుకుందో ప్రజలు కూడా తెలుసుకోవాలని అనుకుంటారని చెప్పారు.

## మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

న్యూఢిల్లీ,ఏప్రిల్1: మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూపెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్ది మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది. ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవానం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తు న్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీ-చర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు- దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న బృందాలు పిలుపునిస్తున్నాయి.



# దామరచర్లకు రైల్వే స్టేషన్ కావాలి




మిర్యాలగూడ ఏప్రిల్ 1:- (వార్త మిర్రర్) గతంలో దామరచర్లకు రైల్వే స్టేషన్ ఉంది. కేవలం ఒక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం స్వార్థ ప్రయోజనం వలన దామరచర్లకు రైల్వే స్టేషన్ లేకుండా పోయిందని ఇక్కడ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు చేశారు. స్టేషన్, మండలంలో ఉన్న ప్రజలందరూ హైదరాబాద్ కు పోవాలంటే మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న విష్ణుపురం రైల్వే స్టేషన్ కు పోవాల్సి వస్తుంది ఆ ప్రాంతంలో కనీసం రోడ్డు కూడా బాగాలేదనీ కనీసం రాత్రిపూట కనీస వీధిలైట్లు కూడా లేవని రాత్రిపూట అక్కడ నుంచి ప్రజలు మహిళలు చిన్నపిల్లలు ఎత్తుకొని నడుచుకుంటూ రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రాంత ప్రజల కోసం దామరచర్ల నుండి హైదరాబాద్ పోయే రెండు. మూడు రైళ్లు ఆగే విధంగా చూడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని దామరచర్ల మండల ప్రజల పక్షాన మరి ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. ఎందుకంటే ఇక్కడి నుండి డబల్ లైన్ వస్తుందని ఈసారైనా సమస్యను పరిష్కారం చేయాలని ప్రయాణికుడు కొండారపు పూర్ణచంద్రనాయుడు కోరారు.



## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం.

## దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 1 ...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్న బియ్యం పథకానికి ఎంతో ఆదరణ లభిస్తుందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు డివిజన్ పరిధిలోని రాజీవ్ శెట్టి నగర్ నందనవనంలో చౌక ధరల దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్నికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దేరంగుల కృష్ణ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మమతా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 1

ఎండల తీవ్రత దృష్ట్యా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామ శివారులోని నల్లగుట్ట వద్ద కందకాల పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు భాజపా గ్రామ శాఖ అధ్యక్షులు డిండిగాల రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 150 మందికి మంగళవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందడానికి తమవంతుగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉదయం 7 గంటల వరకు కూలీలు పని ప్రదేశానికి చేరుకొని ఉపాధిహామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేసి కనీస వేతనం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ మహిళా మోర్చా అధ్యక్షురాలు జుంగోని లక్ష్మి, గ్రామశాఖ ఉపాధ్యక్షులు మాద రాజేశం, ధనరేకుల మహేష్, డిండిగాల సాయికుమార్, కనికరపు శివకుమార్, ఏగోలకు సాయి, శనిగరపు నరేష్, శ్రీరాముల శ్రీనివాస్, శనిగరపు వినీత్, మోతె రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టిలో మెరిసిన మాణిక్యం సిద్దాల కృత్తిక

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 1 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సిద్దాల లావణ్య, బీరప్పల కుమార్తె కృత్తిక గ్రూప్-1 పరీక్షలో ఐదవ ర్యాంకు సాధించి తన ప్రతిభను నిరూపించుకుంది.ఆమె విజయాన్ని గౌరవిస్తూ మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, " లిమట్టిలో మెరిసిన మాణిక్యం లాంటి కృత్తిక, కష్టానికి లభించే ఫలితానికి ప్రతీక. ఆమె భవిష్యత్తులో ఉన్నతమైన పదవిని చేపట్టబోతుండటం గర్వకారణం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొని కృత్తికను అభినందించారు.

# హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం ఆపేంత వరకు పోరాటం

### అక్రమ అరెస్టులను విద్యావంతులు, మేదావులు ఖండాంచాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సైదానాయక్




మిర్యాలగూడ ఏప్రిల్ 1:- (వార్త మిర్రర్) నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని వేలం వెయ్యడానికి కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గత వారం రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోరాడుతున్న విద్యార్థి లోకంపై పోలీసులు ఉక్కుపాదం మోపడం దుర్మార్గమన్నారు. విశ్వవిద్యాలయాలు పరిశోధక కేంద్రాలుగా ఉండాలి తప్ప ప్రభుత్వ కాండతో నిత్యం ఆందోళనలు పోలీసుల నిర్బంధంతో ఉండడం ఈ దేశానికి రాష్ట్రానికి ప్రమాదం అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని చెబుతున్న మేధావుల మాటలు నీటి ముటలుగా మారుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ మంత్రులులు గుర్తుపెట్టుకోవాలని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి మీ తాటాకు చప్పుళ్లకు విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అదరదు బెదరదని కెసిఆర్ లాంటి నియంతని ఎదుర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం అంత పెద్ద సమస్య కాదని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు గద్దె దిగడం ఖాయమని ఇది కాంగ్రెస్ ప్రభుత్వంకు గతంలో అనుభవం కూడా ఉందని అన్నారు. తక్షణమే యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపేయాలని, నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులను విద్యావంతులు, మేధావులు ఖండించాలని అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో గతంలోలా ముందస్తు అరెస్టులేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతామంటే ఇదేనా అని ప్రశ్నించారు. మొన్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకు నిర్వహించొద్దని సర్క్యులర్ విడుదల చేయడం, ఇప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయానికి పెట్టడం ముఖ్యమంత్రి మాటకు చేతులకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు అరెస్టయిన వాళ్లు ఎస్ఎఫ్ఐ నాయకులు రఘు, ఆనంద్ ,రవి, రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్, పట్టణ కార్యదర్శి నుమన్, బిస్మిల్లా అరెస్టు చేశారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకోవాలి

### ఎంపీడీవో శేషగిరి శర్మ



మిర్యాలగూడ, ఏప్రిల్ 1:- (వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 15 మార్చి 2025 నుంచి ప్రారంభించారనీ. రాజీవ్ యువ వికాసం - 2025 సంవత్సరం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపీడిఓ ఎం.శేషగిరిశర్మ మంగళవారం విలేఖరులకు తెలిపారు. సంవత్సరానికి 1.50 లక్షల లోపు ఆదాయమున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రేషన్ కార్డున్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకాలకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు ఉండవలెను. వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరాల వయస్సు ఉండవలెనన్నారు.రూ. 50 వేల లోపు రుణం 100 శాతం రాయితీ,రూ. 1 లక్ష లోపు రుణం - 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణం. రూ.1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం 80 శాతం రాయితీ, 20శాతం బ్యాంకు రుణం,రూ.2 లక్షల నుండి 4 లక్షల రుణం, 70 శాతం రాయితీ 30శాతం బ్యాంకు రుణందరఖాస్తు ఓబిఎంఎంఎస్ (ఆన్లైన్ బెనిఫిసరీ అండ్ మానిటరింగ్ సిస్టం)వెబ్ పోర్టల్ ద్వారా చేసుకోవచ్చున్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్/సేవా కేంద్రంలో సమర్పించాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రంలో డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించుటకు ఈ నెల 14వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్పోర్టు సైజు ఫోటోలు, డాక్యుమెంట్లు సమర్పించాలని కోరారు.

# పల్లె దావఖాన భవనాన్ని ప్రారంభించిన ఎం ఎల్ ఏ సంజయ్ కుమార్



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 1జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో మహితపూర్ గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 20 లక్షలతో నిర్మించిన పల్లె దావఖాన భవనాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి, గ్రామంలో సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 14 లక్షలతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గ్రామానికి చెందిన 7గురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1 లక్ష 5 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.. సన్నబియ్యం పంపిణీ నిరుపేదల పాలిట వరం ..సన్న బియ్యం పంపిణీ ద్వారా నిరుపేదలకు నిజమైన ఆహార భద్రత..తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పల్లె దవాఖానా లు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయి. తల్లి పిల్లలకు, అంటూ రోగాలు, వివిధ రకాల పరీక్షలు, టీకాలు వంటి అనేక వ్యాధులకు ఉపయోగం పల్లె దవాఖానా. రోగం వచ్చిన తర్వాత కన్నా రోగం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రం లో 84 లక్షల కుటుంబాలకు ఉపయోగం. జగిత్యాల నియోజకవర్గం లో 86వేల కార్డు లు 2 లక్షల మందికి 15 వేల క్వింటాళ్ల బియ్యం తో ఉపయోగం ఉన్నాయి. త్వరలోనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తాం..సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రైతులు సన్న బియ్యం పండించడానికి ప్రోత్సాహకంగా ఉంటుంది..సన్న వడ్ల కు 500 బోనస్ ఇవ్వడం తో రైతులకు మేలు..జగిత్యాల పట్టణం లో 30 కోట్ల తో పనులు జరుగుతున్నాయి అన్నారు..దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమం అభివృద్ధి లో దూసుకుపోతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మెడికల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్, ఎంపీవో సుష్మా, ఏఈ ప్రసాద్, ఆర్ఎంఓ విజయ్ రెడ్డి, రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ ఏఎంసీ ఛైర్మెన్ గన్నే రాజిరెడ్డి, మండల, పట్టణ నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రావు, శ్రీనివాస్ గౌడ్, ముఖీద్, శ్రీనివాస్, అచ్యుత రావు, రాజీరెడ్డి, మోహన్, జక్కుల చంద్ర శేఖర్, తిరుపతి గౌడ్, రవీందర్ గౌడ్, గంప ఆనందం, కొల్ల నారాయణ, దాసరి గంగాధర్, జలపతి, తిరుపతి, మల్లయ్య, సత్తన్న, కిషన్ రావు, మహేంద్ర బాబు, సురవిజయ్, చంద్ర తేజ, దశరత్, శుక్రూ, అధికారులు, నాయకులు,మహిళలు,రైతులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ సారి రక్తదానం చేసిన జాతీయవాద ఉపాధ్యాయుడు



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ కు చెందిన చెర్లకొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న జాతీయవాద ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త దొంగ జితేందర్ రెడ్డి ఆరవ సారి రక్తదానం చేసాడు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గల నేలవెల్లి బ్లడ్ బ్యాంకు లో రక్తదానం చేసిన జాతీయవాద ఉపాధ్యాయుడిని తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అభినందించారు.



## దైవ చింతనతో

## దుర్వ్యసనాలు తగ్గించడమే దీక్షల ఉద్దేశం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 1

దైవ చింతనతో దుర్వ్యసనాలు తగ్గించుకోవడమే దీక్ష ఉద్దేశమని పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు. రాయికల్ మండలం చింతలూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం లో మంగళవారం పలువురు యువకులు ఆంజనేయ స్వామి దీక్ష తీసుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారణ చేశారు. ఈ సందర్భంగా చెరుకు మహేశ్వర శర్మ మాట్లాడుతూ, మనిషి తాను అనుసరిస్తున్న జీవన విధానమును మరింత వృద్ధి చేసుకోవడానికి నియమముగా నడుచుకొను విధమును దీక్ష అంటారని తెలిపారు. హైందవ ధర్మంలో, ఆధ్యాత్మిక వృద్ధికి దైవ దీక్షలు అనుసరణీయమని చెప్పారు. దైవ చింతన ద్వారా మానసిక ఉన్నతిని సాధించి సమాజం లో ధర్మవంతులైన పౌరులుగా ఎదగడానికి మన పూర్వీకులు అనుభవజ్ఞులైన గురువులు సూత్రీకరించినవి దీక్షలని వివరించారు. హనుమాన్ దీక్షలు, అయ్యప్ప దీక్షలు, శివ దీక్షలు, భవానీ దీక్ష, సేవాలాల్ దీక్ష వంటి వాటి వల్ల యువతలో సేవా భావం సమైక్యత, ధర్మముగా జీవించడం అలవడుతుందని అన్నారు. ఏ పని అయినా ఒక నియమముగా 5,11,21, 40 రోజులు చేస్తే అదే అలవాటుగా మారుతుందని తెలిపారు. నియమబద్ధంగా,సంస్కారంతో భక్తిగా దీక్షలు తీసుకున్న వారు తాము చేసే వృత్తి లో ఉన్నతిని సాధిస్తారని దీక్షా స్వాములు విశ్వసిస్తారు. ఈ దీక్ష లో దండ్ల రవి, ఉప్పు రాకేష్, అల్లెపు రఘు, ముక్కల సాయిలు, కొత్తనరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## 365 వ వర్ధంతి ని గ్రామ గ్రామాన ఘన నివాళులర్పించాలి

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ దళిత బహుజన విప్లవ వీరుడు మొగలు పాలకులను తరిమి కొట్టిన యోధుడు బడుగు బలహీన వర్గాల అశ జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 365 వ వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన బడుగు బలహీన వర్గాల ప్రజలను కలుపుకొని గౌడ కులస్తులు విజయవంతం చేయాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ పిలుపు నిచ్చారు.రాష్ట్రంలోని గౌడ కులస్తులు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామాలలో పట్టణాలలో వాడ వాడల పాపన్న విగ్రహాలు ఉన్నచోట విగ్రహాలకు పూల మాలలు వేసి లేని వద్ద పాపన్న చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వర్ధంతి జయప్రదం చేసి పాపన్న పోరాట చరిత్రనుప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్



# ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం

## హాజరైన జువ్వాడి కృష్ణారావు

వార్త మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 01 :


మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఇట్టి కళ్యాణ మహోత్సవానికి జువ్వాడి కృష్ణారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే డాక్టర్ రేగొండ రాజేష్, ఏడి మనోహర్, గోపిడి శ్రీనివాస్ , పుంద్రా శ్రీను, బాపు రెడ్డి పాల్గొన్నారు వీరిని ఏఎంసీ చైర్మన్ పుష్పలత నరసయ్య మరియు విడిసి సభ్యులు శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో గ్రామ భక్తులు వీడీసీ సభ్యులు సతీష్ రెడ్డి , విజయ్ , అంజయ్య, సాయి రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, భూమారెడ్డి ,రాజమల్లయ్య, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, దేవయ్య, బుచ్చిరెడ్డి ,కొమురయ్య, రాజ తిరుపతి,సాగర్,మోహన్, గంగాధర్, వివిధ గ్రామాల భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.



## దేశ చరిత్రలోనే చిరస్థాయిగా


## నిలిచిపోయే సన్న బియ్యం పథకంలి- సి హెచ్ యాదయ్య

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 1 ...మహేశ్వరం:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత సన్న బియ్యం పథకం అమీర్‌పేట్,మాణిక్యమ్మ గూడ,చిన్నతుప్పర,పోరండ్ల,దుబ్బచెర్ల,పెండ్యాల గ్రామలలో మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య సన్నబియ్యం పథకం ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ....పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకమని, రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని తెలిపారు,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,అమీర్‌పేట్ గ్రామ మాజీ సెక్రెటరీ గుండమోని అంజయ్య,అమీర్పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి,అమీర్పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్,అమీర్పేట గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చైర్మన్ గోల్కొండ శ్రీనివాస్,అమీర్పేట గ్రామ ఎస్సిసిఎల్ అధ్యక్షులు ఎన్,బాలరాజు, అమీర్పేట్ గ్రామ మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు కడల భాస్కర్, మరియు,మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, గ్రామ పెద్దలు ,మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు రేషన్ డీలర్లు, మరియు నాయకులు,అమీర్‌పేట్ గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ,అమీర్‌పేట్ (కె ఎల్ ఆర్ ) సోషల్ మీడియా అధ్యాక్షులు ఎర్ర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు....



## విద్యుత్తు షార్ట్ సర్క్యూట్తో షాపులో అగ్ని ప్రమాదం ఆస్తి నష్టం

మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 1:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయ సమీపంలో లక్ష్మి ఫ్యాషన్ బోటిక్ లో మంగళవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం జరిగింది. ఉదయం షాపు తెరిచేందుకు నిర్వాహకులు పోలిశెట్టి సక్కుబాయి రాగా లోపలి నుంచి పొగలు వస్తుండటం చూసి షట్టర్లు తీసి విద్యుత్ సరఫరా తొలగించి, నీళ్ళు చల్లి మంటలను ఆర్పారు. షాపులో మగ్గం వేసేందుకు ఉంచిన చీరెలు, బ్లౌజులు, ఇతర దుస్తులు, అదేవిధంగా అందులో జీరాక్స్ మిషన్, లామినేషన్ మిషన్లు కాలిపోయాయి. సుమారు 7 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని నిర్వాహకురాలు పోలిశెట్టి సక్కుబాయి తెలిపారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వారు వచ్చే లోగా మంటలను ఆర్పారు.



## పేదవారికి కడుపునిండా అన్నం

## పెట్టడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం ..సామిడి గోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 1 ...

పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమం పేదవారికి కడుపునిండా అన్నం పెట్టడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం మంగళవారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో పలు రేషన్ షాపుల్లో) కిచన్న గారి లక్ష్మి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచారకమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి హాజరై ప్రారంభించారు ఈ కార్యక్రమం లోరేషన్ షాప్ డీలర్లు, తెలంగాణ లిరాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ నాయకులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగరవి,పన్నాల సురేష్, ఏనుగుల రవి, పరమేష్ యాదవ్ తిరుపతయ్య,కృష్ణ దేవరపల్లి యది రెడ్డి దీనెష్,సత్తయ్య సుదీర్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# తాను మంజూరు చేయించిన

# అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించడం సిగ్గు చేటు

### తనకు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

### కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఆగ్రహం

ఎల్బీనగర్ 01,ఏప్రిల్ : తాను మంజూరు చేయించిన అభివృద్ధి పనులను తనకు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ ఉల్లంఘించి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించడం సిగ్గుచేటని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేస్తున్న రాజకీయ కుట్రలు, కుతంత్రాలను తరిమికొడతామని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ ఎఫ్సీఐ కాలనీలోని కార్పొరేటర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం ఉదయం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్సీఐ కాలనీ నుండి ఆర్టీసీ కాలనీ వరకు దాదాపు రూ.55 లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పోరేటర్ అయిన తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే శంకుస్థాపనలు చేయడం ఎమ్మెల్యే కుట్ర రాజకీయాలకు అద్దం పడుతుందన్నారు. కార్పొరేటర్ లెటర్ పాడ్ పై మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ సహకారంతో వాటర్ వర్క్స్ ఎండితో పలు సందర్భాల్లో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిధులు సాంక్షన్ చేపిస్తే, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దొంగ చాటుగా వచ్చి శంకుస్థాపన చేయడం, కొబ్బరికాయలు కొట్టిన తీరు ఇదేనా ఆయన రాజకీయ నీతి అని కార్పొరేటర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే తన సొంత లెటర్ ప్యాడ్ పై నిధులు సాంక్షన్ చేయించి శంకుస్థాపనలు చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఈనెల 10వ తేదీ సమయంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుతో పనులు శంకుస్థాపన చేయడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కానీ ఎమ్మెల్యే మంగళవారం తన అనుచరులతో కలిసి తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే శంకుస్థాపనలు చేసి కొబ్బరికాయలు కొట్టడం అనైతికమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి రాజకీయ కుట్రలు చేయడంలో దిట్ట అని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక తన రాజకీయ పబ్బం కడుక్కోవడానికి ఎమ్మెల్యే సాగిస్తున్న



రాజకీయ కుట్రలను ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు గమనిస్తున్నారన్న విషయం ఎమ్మెల్యే మర్చిపోవద్దని హెచ్చరించారు. ఎమ్మెల్యే కాలనీలో పర్యటన పేరుతో ఆయా కాలనీలో ఉన్నటు వంటి ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలను గమనించి తన అనుచరులతో కలిసి కబ్జాలకు పాల్పడుతుండం, అందుకు సజీవ సాక్ష్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో అన్యాక్రాంతమైనటు వంటి ప్రభుత్వ ఆస్తులే నిదర్శనమని విమర్శించారు. బయటకు కనిపించే సుధీర్ రెడ్డి వేరు.. లో లోనా కుట్రలు చేసే మరో సుధీర్ రెడ్డి తీరే వేరని, అందుకు సాక్ష్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఏ నాయకుడిని ఎదగనీ యకుండా తన రాజకీయ అవసరాల కోసం ఎవరినైనా బలిచేసే గుణం సుధీర్ రెడ్డికే ఉందన్నారు. ఎమ్మెల్యేకు దమ్ముంటే బహిరంగ చర్చకు తాను సిద్ధమని, ఎమ్మెల్యే లెటర్ ప్యాడ్ పై సాంక్షన్లు చేయించుకొని శంకుస్థాపనలు చేసు కుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. గత కొంత కాలంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్న మాటలు, ఎమ్మెల్యే చేస్తున్న కుట్రలో కుతంత్రాలకు జరుగుతున్నటు వంటి సంఘటనలను నిదర్శనం అన్నారు . వనస్థలిపురం డివిజన్ అభివృద్ధితో పాటు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో అభివృద్ధి పనులను మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయిస్తుండడంతో సుధీర్ రెడ్డిలో రాజకీయ అభద్రత భావం నెలకొనడంతోనే కుట్ర రాజకీయాలకు తెర లేపాడని కార్పొరేటర్ విమర్శించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాంగ్రెస్ లో చేర డానికి చేస్తున్న కుట్రలు నియోజకవర్గ ప్రజలకు రాబోవు రోజుల్లో తెలియ చెప్తామని, ఎన్ని సందర్భాల్లో ఎక్కడెక్కడ కలిసి పార్టీ మారడానికి సుధీర్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను ప్రజల ముందు వివరిస్తామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే తన రాజకీయ కుట్ర వ్యవహారాలకు అనిగిమనిగి ఉండే నాయకులని తన వెంట తిప్పుకుంటాడని, అలా కాదని ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నటు వంటి ప్రజాప్రతి నిధులను, నాయకులను సైతం తన అనుచరులతో కలిసి భౌతిక దాడులు చేయించడం, అక్రమంగా కేసులు, నాయకులను ఇంటికి వినిపించి తలుపులు పెట్టి బెదిరించడం ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో సుధీర్ రెడ్డి రాజకీయ ఆకృత్యాలు అనేకం ఉన్నాయని చెప్పారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అన్యాక్రాంతమైనటు వంటి ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, పార్కు స్థలాలు, మిగులు భూములు, వివాదాస్పల స్థలాల్లో తల దూర్చడం, సెటిల్మెంట్లకు పాల్పడటం వంటి అంశాలు ఎన్నో ఉన్నాయని వెంకటేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బహిరంగ చర్చలో పాల్గొని తానే నిధులు సాంక్షన్ చేయించానని రాత పూర్వకంగా నిరూపిస్తే ప్రజల సమక్షంలో ఎక్కడనైనా సరే క్షమాపణ చెప్పడానికి తాను సిద్ధమని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేతో ఎలాంటి సహకారం లేకుండానే వనస్థలిపురం డివిజన్లో ఇప్పటికే దాదాపు రూ.12 కోట్ల రూపాయలతో ప్రజా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని కార్పొరేటర్ వెల్లడించారు. సుధీర్ రెడ్డి చేస్తున్న రాజకీయ కుట్ర కుతంత్రాలను ఇక ముందు సాగనివ్వమని, రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ఎల్బీనగర్ ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు . అనంతరం వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేసిన రాజకీయ కుట్రలో భాగంగానే గతంలో తాను అనేక ఇబ్బందులకు గురయ్యానని, అక్రమంగా కేసులు పెట్టించి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వ్యవహరించిన తీరు ఊసరవెల్లి రంగులు మార్చినట్టుగా ఉందని ఆయన విమర్శించారు. అనేక సందర్భాల్లో తనపై అక్రమంగా కేసులు పెట్టించడం తోపాటు పాటు భౌతిక దాడులకు సైతం తన అనుచరులతో కలిసి చేయించిన ఘనత సుధీర్ రెడ్డికే దక్కిందని ఆయన విమర్శించారు. రాజకీయాల్లో ఎప్పుడు కూడా పదవులు శాశ్వతం కాదన్న విషయం ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలని, ఇప్పటికైనా కుట్రలు కుతంత్రాలు మాని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, నాయకులు సాయి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు పరిరక్షణే మన ధ్యేయం

## ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి

దేవరకొండ ఏప్రిల్ 01 వార్త మిర్రర్ ::దేవరకొండ మండలం ఆరవ మహాసభ మండల కేంద్రంలోని పల్లా పర్వత రెడ్డి భవన్లో జరిగింది.ఈ మహాసభలో ఏఐటీయూ జెండాను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి ఎగురవేశారు.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన పల్లా నరసింహారెడ్డి ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాల హక్కులను కాలరోస్తూ పని గంటల విధానం పెంచుతూ కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తుందని ఆయన అన్నారు రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి ఈ ప్రభుత్వం అనేక ఆంక్షల పెడుతూ కాలయాపన చేస్తూ కార్మికుల ఇబ్బందులు గురిచేస్తుందని ఒక కార్మికుడు తాను సంక్షేమ బోర్డులో చేరాలని గాని రెన్యువల్ చేసుకోవాలన్న గాని నెలలు తరబడి ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉందని ఇలాంటి పరిస్థితుల నుంచి బయట పడాలంటే పోరాటాల శరణ్యం అని ఆయన పిలుపునిచ్చారు భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల పెంచాలని సహజ మరణాన్ని ఐదు లక్షల వరకు పెంచాలని పెళ్లి కానుక 30 వేల నుండి 50 వేలకు పెంచాలని డెలివరీ కేసుని 50




వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మహాసభకు గ్యార వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి దేవ సుదర్శన్ రెడ్డి ఏఐటియుసి డివిజన్ కోశాధికారి జూలూరి వెంకటరాములు మండల కార్యదర్శి అలముని మల్లయ్య కొమెరి సైదులు ఎర్ర లక్ష్మీనారాయణ పల్లె యాదయ్య పవన్ మల్లయ్య వెంకటయ్య యాదయ్య శీను తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎం.ఎల్.ఏ సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో జగిత్యాల రోడ్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంగళవారం రోజున జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్. ఎం. సంజయ్ కుమార్ ప్రారంభించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు కి సింగరేణి సీఎండీ. శ్రీధర్ తో ఉన్న అనుబంధం తో సింగరేణి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద రాయికల్ పట్టణములో ఇట్టి ఓపెన్ జిమ్ ను మంచి ఆహ్లాదకరమైన ప్రదేశంలో, చుట్టూ పచ్చని చెట్ల మధ్య ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఈ జిమ్ ఏర్పాటుకు కృషి చేసిన మాజీ మునిసిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు ని అభినందించారు. అలాగే ఇట్టి జిమ్ ఏర్పాటుకు నిధులు సమకూర్చిన సింగరేణి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. మారుతున్న కాలాన్ని బట్టి ప్రజలు అందరూ శారీరకంగా దృఢత్వం పొందినప్పుడే మానసికంగా కూడా దృడంగా ఉండగలరని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్య వంతులు అవుతారని.. అందుకు ఈ జిమ్ ఏర్పాటు సహాయ పడుతుందని, రాయికల్ పట్టణ ప్రజలు ఇట్టి జిమ్ ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రాయికల్ పట్టణ విస్తీర్ణం దృష్ట్యా పట్టణంలో మరిన్ని జిమ్ లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ



కార్యక్రమంలో వారితో పాటు మునిసిపల్ కమీషనర్ టి. మనోహర్, ఎంఏఈ సి. వి. ప్రసాద్, మాజీ మునిసిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మునిసిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## మాహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు సబితా ఇంద్రారెడ్డి భరోసా

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 1 ...

గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఎర్రమేకల.పద్మమ్మ నగరంలోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నరు,వారికి ఆర్థిక పరమైన ఇబ్బందుల దృష్ట్యా నేనున్నానంటూ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి చొరవతీసుకుని రూ”2,00,000/- ఎల్ ఓ సి అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఏ అవసరం వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ధైర్యం చెప్పారు..వారికి ధన్యవాదాలు తెలిపిన ఎల్ ఓ సి లబ్దిదారు పద్మమ్మ భర్త పర్వతాలు ఈ కార్యక్రమంలో మహేశ్వరం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దుడ్డు క్రిష్ణ యాదవ్ మండల యూత్ ప్రెసిడెంట్ దయాలు శ్రీను మిద్దింటి సురేష్ తెల్జీరి.శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## చట్ట సభలలో బీసీల రిజర్వేషన్ అమలు చేయాలని చలో ఢిల్లీ

## -బీసీ సంక్షేమ సంఘం కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు గొడుగు బాల్ చందర్

కల్వకుర్తి ఏప్రిల్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి :- స్థానిక సంస్థలలో మరియు ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని మరియు దేశవ్యాప్తంగా దేశ జనగణనలో బీసీ కులగనన నిర్వహించాలని డిమాండ్ తొ ఏప్రిల్ 2 తారీకున జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీల పోరు గర్జన ప్రత్యేక రైల్లో చర్లపల్లి నుండి వేలాది మంది బీసీ నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్. కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్. సింగం నాగేష్ గౌడ్. గొడుగు మహేష్ యాదవ్ పిలుపుమేరకు తరలి వెళ్లడం జరిగింది. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ద్యాగ అనిల్ కుమార్.కల్వకుర్తి తాలూకా బిజీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొడుగు బాల్ చందర్. తర్నికల్ మాజీ సర్పంచ్ తాళ్ల పాండు గౌడు. యంగంపల్లి పోలందాస్ రామస్వామి. అంబిక. కడారి చందు యాదవ్. రామస్వామి యాదవ్.దోమ వెంకటేష్. శివ గౌడ్.భరత్ కృష్ణ. శివమణి. పాల్గొన్నారు.

# హెచ్.సి.యు. భూముల వేలానికి వ్యతిరేకంగా ఓయూలో నిరసన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 1 ... హెచ్.సి.యు. భూములను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన నిర్వహించిన అనంతరం ర్యాలీ నిర్వహిస్తుండగా పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. వారిని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ తుంగ బాలు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి, ఓయూ అధ్యక్షుడు ఉదయ్, కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ, బీఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ సత్యవతి తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం హెచ్.సి.యు.లో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రచారం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ నేతలు సంపద సృష్టించి పాలన సాగిస్తామని చెప్పి అధికారం వచ్చాక ప్రభుత్వ భూములను అమ్మితే తప్ప ప్రభుత్వాన్ని నడపలేం అన్నట్టుగా వ్యవహరించడం సరైనది కాదని మండిపడ్డారు. గుంట భూమి కూడా అమ్మబోమని చెప్పిన గుంపు మేస్త్రీ ఇప్పుడు ఏకంగా నగర జీవవైవిద్యానికి ఆయువుపట్టుగా ఉన్న 400 ఎకరాల భూమి కబళించాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. విద్యాలయాలే దేవాలయాలుగా భావించే తరుణంలో అలాంటి వర్సిటీ భూములు, భావితరాలకు అందించే సంపదను ఇలా అమ్మేస్తూ పోతే రేపటి తరానికి ఏమందిస్తారని ప్రశ్నించారు. ఆ 400 ఎకరాలలో వన్య ప్రాణులు జీవిస్తున్నాయి అని, ఒకసారి ఆలోచించండని ప్రతిపక్షాలు, విద్యార్థులు కోరితే ఈ అహంకారపు ముఖ్యమంత్రి గుంట నక్కలు ఉన్నాయంటూ వెకిలి నవ్వులు, వెకిలి మాటలు మాట్లాడటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మొదలు ప్రజామోదయోగ్యమైన పనులు ఇప్పటి వరకు ఒక్కటి కూడా చేయలేదని దుయ్యబట్టారు. ఇన్ని రోజులు మూసీ ప్రక్షాళన, హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టారని, ఇప్పుడు నోరులేని వన్యప్రాణుల నీడను చిదిమేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేతకాని ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మా భూములు గుంజుకోవద్దు అని యూనివర్సిటీ విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే కర్కశంగా, నిరంకుశంగా ఆడపిల్లలు అని కూడా చూడకుండా పోలీసులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఇంత జరుగుతున్న రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కేరళ, గుజరాత్ రాష్ట్రాల్లో పర్యావరణం అంటూ గొంతు చించుకుంటున్న రాహుల్ తెలంగాణ విషయంలో స్పందించాలని డిమాండ్ చేశారు. హెచ్.సి.యు. పూర్వ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు వంటి వాళ్లు నోరు ఎందుకు విప్పడం లేదు సమాధానం చెప్పాలని అన్నారు. వైస్ ఛాన్సర్ అనుమతులు లేకుండా వర్సిటీ క్యాంపస్లలోకి పోలీసులు ఎలా ప్రవేశిస్తారని మండిపడ్డారు. ఉన్నత విద్యా కేంద్రాలైన యూనివర్సిటీలలోకి పోలీసు బెటాలియన్లను పంపి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పుట్ట లక్ష్మణ్, విజయ్, నవీన్, కిరణ్ గౌడ్, సుమంత్, చటారి దశరథ్, నాగేందర్, జంగయ్య, శ్రీమాన్, రమేష్ గౌడ్, శీను నాయక్, గ్యార నరేష్, క్రాంతి, సత్య తదితరులు పాల్గొన్నారు.




# ఊర్కొండ పేట ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- దేవాలయ పాలకమండలి రద్దు చేయాలి
- హిందూ దేవాలయాలలో నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి
- విశ్వహిందూ పరిషత్ హిందూ డిమాండ్





కల్వకుర్తి ఊర్కొండ ఏప్రిల్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- పవిత్రమైన పుణ్య క్షేత్రాలలో మహిళలకు భద్రత లేకుండా పోవడాన్ని విశ్వహిందూ పరిషత్ హిందూ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని విశ్వహిందూ పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు శివయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఊర్కొండ పేట ఆంజనేయస్వామి దేవాలయనికి విశ్వహిందూ పరిషత్ హిందూ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామిని దర్శించుకొవడం జరిగింది. ఈ సందర్భంగా శివయ్య గౌడ్ మాట్లాడుతూ హిందూ దేవాలయాల వద్ద ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరమని ప్రజలు, భక్తులు తీవ్ర ఆవేదన ఆందోళన చెందుతున్నారని భక్తులు వారి యొక్క కష్టాలు తొలగాలని, వారి జీవితంలో ఆనందం ఉండాలని దేవుని గుడికి వెళ్లి పూజలు చేస్తారు..కానీ దేవుని దేవాలయ ప్రాంగణంలో మహిళలకు రక్షణ లేకుండా పోతే,బయటికి రావాలన్న భయభ్రాంతులకు గురవుతురాన్నారు. ఆంజనేయ స్వామి దేవాలయానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వారి కోరికలను తీర్చుకోవడానికి స్వామి వారిని దర్శించుకుంటారనిఎంతో ప్రాముఖ్యత కలిగిన ఆలయం లో ఇలాంటి సంఘటనలు ఈ ప్రాంతం లో చోటు చేసుకోవడం పై ప్రజలు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.దేవాలయలలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా,ఆలయంలో నిత్యం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని,గుడి ప్రాంగణం అంత సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ఆలయం వద్ద సరైన వసతులు కల్పించాలని, దేవాలయ పాలకమండలిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, మొగిలి దుర్గాప్రసాద్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి దన్నోజు నరేష్ చారి, హిందూ సంఘాల ప్రతినిధులు ఆంజనేయులు, రాము, వివేకానంద, బొట్టు రాజు, ఉరుకొండ మండల బిజెపి అధ్యక్షులు రాజేందర్, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, ఆంజనేయులు సందీప్ కుమార్ లక్ష్మణ్ కుమార్ గౌడ్ కొమ్ము శ్రీను బండి మల్లేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతి అయిన దుకాణదారులకు ఆర్థిక సహాయం అందజేత





కల్వకుర్తి ఏప్రిల్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో సుభాష్ నగర్ కాలనీలో ఉన్న అప్నా బజార్,ఎంఎస్ సొల్యూషన్ సోమవారం రోజు అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిన విషయాన్ని పట్టణ ఆర్య వైశ్య సంఘం నాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ కు చెప్పడంతో, వెంటనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు తో కలిసి మంగళవారం సాయంత్రం ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. పూర్తిగా కాలిపోయిన కంప్యూటర్ లను, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలించారు. అనంతరం బాధితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారికి మనోధైర్యం కల్పించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ "1,16,000 ఒక లక్ష పదహారు వేల రూపాయల చెక్కును అందించారు. జిల్లా, రాష్ట్ర నాయకులు,కుల సంఘాలు స్పందించి బాధితులను ఆదుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు కిరణ్ ప్రసాద్,రవి, పూరీ రమేష్, కల్మిచర్ల రమేష్, శ్రీధర్,ముత్యాలు,వాస శేఖర్,మనోహర్,బాలకృష్ణ,లింగం,కృష్ణయ్య,శ్రీను .బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్,మధు,మాజీ సర్పంచ్ జంగయ్య, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ వైస్ ఎంపీపీ అరుణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,వాహీద్, సాదిక్, భీమయ్య, మేకల శ్రీనివాసులు, గుత్తి వెంకటయ్య,కాజా, సిద్ధగోని నరేష్ గౌడ్, మాడుగుల వంశీ, మహేష్, రాజు నాయక్, గుండియా నాయక్, హనుమంతు, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 1 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేట్, బాలాపూర్ లలో రేషన్ దుకాణాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన లిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదలకు అండగా ఉండే పార్టీని అన్నారు. పేద ప్రజలకు ఇస్తున్న రేషన్ బియ్యం ద్వారా నాణ్యత లోపం కారణంగా అందరూ వినియోగించుకోలేక పోయారని అన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రత్యేక దృష్టి సారించి సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సమర్థించాల్సిందే అన్నారు. ప్రతి ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించాల్సిందే అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, బలింగని జంగయ్య, పెద్దబావి సింహ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, క్యారగారి శ్రీధర్, ఇక్కే శ్రీనివాస్, టేకుల సుధాకర్ రెడ్డి, గొరిగే శ్రీశైలం, తుళ్ల నరహరి గౌడ్, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, సుర్ణగంటి విజయ్, నీరుడు శ్రీరాములు, వంగేటి కొండల్ రెడ్డి, మేకల సంజీవ, ఇక్కే వెంకటేశ్వర్, పగడాల రమేష్, నెల్లూరు సుధాకర్, గిరి ముదిరాజ్, శ్రీకాంత్, కిరణ్, రాజు అనురాధ తదితరులు పాల్గొన్నారు.





## జీడిపల్లి లో సీసీ రోడ్డు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి,ఏప్రిల్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామపంచాయతీ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆ సహకారం మేరకు ఎస్,డీ.ఎఫ్ నిధుల తో 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. జీడిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులతో మరియు గ్రామ ప్రజలతో కలిసి సీసీ రోడ్డు కు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చినట్టు వంటి హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటు వెళ్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి కి జీడిపల్లి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి దయను పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జీడిపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు,మాజీ వార్డు సభ్యులు రామకృష్ణ,మాజీ సర్పంచ్ మంగ ఎల్లయ్య,పి రమేష్ గౌడ్,మాజీ సర్పంచ్ బీమ్లా,కుంబర్తి జగదీశ్వర్,పి వెంకటేష్ గౌడ్,టి కిష్టారెడ్డి, ఎల్ గణేష్ చారి,ఎం భాస్కర్,దాచేపల్లి శేఖర్,కుమ్మరి శ్రీను,ఎండి ఎండి సాదిక్,కుమ్మరి రామస్వామి,కోట్ల రాములు, కుమ్మరి మల్లయ్య,భాష మౌని రాజు,ఎం రాఘవేందర్,ఎల్ భాస్కరాచారి, ఎండి కాజా పాషా,తదితరులు పాల్గొన్నారు



## బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవాలకు రావాలని మంద కృష్ణకు ఆహ్వానం ఆహ్వానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 1....తార్నాక డివిజన్ కు చెందిన మాదిగ సంఘాల నాయకులు మంగళవారం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ నెల 5న తార్నాక డివిజన్ శాంతినగర్ లో నిర్వహింతలపెట్టిన దేశ మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్రామ్ జయంతి (సమతా దివస్) ఉత్సవాలకు రావాలంటూ ఆయనకు ఆహ్వానాన్ని అందజేశారు. శాంతినగర్ చౌరస్తాలో సాయంత్రం 6 గంటలకు జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల నాయకులు ముత్యాల గీతాదయాకర్ రావు, అనసూయమ్మ, మణెమ్మ, వీరబాబు, మహేశ్, కుమార్ శాను,మల్లికార్జున్, ప్రభాకర్, యాదగిరి ు పాల్గొన్నారు.

## సగర జాతి ఐక్యతకు కృషి చేస్తున్న సోషల్ మీడియా సగర నారి లావణ్య శ్రీరామ్ సగర

### ఒక ఆడబిడ్డగా సగరుల ఐక్యతకు కృషి చేస్తున్న లావణ్య శ్రీరామ్ సగరను సగర మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

తెలంగాణ రాష్ట్ర సగర సంఘం సోషల్ మీడియా ఇన్చార్జిగా సగర జాతి వెలుగులోకి రావడానికి నిరంతరం నిమగ్నమై సేవ చేస్తూ.! తెలంగాణ సగర సంఘానికి ఆడబిడ్డగా రాష్ట్రానికి దూరంగా మహారాష్ట్రలో ఉంటూ సగర సంఘం నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ సగర సంఘాన్ని బలోపేతానికి కృషి చేస్తూ.! సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రలు, సగర బతుకమ్మ ఆట పాటలు, భద్రాచలం పాదయాత్రలు, సగర విద్యార్థుల విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల బహుమతి ప్రధానోత్సవం లో ప్రతి కార్యక్రమానికి మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ కు వచ్చి కార్యక్రమంలో మమేకమై. సగరుల ఐక్యతకు కృషి చేస్తున్న లావణ్య శ్రీరామ్ సగర నేడు తన జన్మదిన సందర్భంగా రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నాయకులు, తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర, ముత్యాల హరి కిషన్ సగర, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, ఆలేటి యాదగిరి సాగర్, సూదం శేఖర్ సాగర్, తెలంగాణలోని జిల్లా కమిటీలు, నగర కమిటీలు, లావణ్య శ్రీరామ్ సగర కు చరవాణి ద్వారా, సోషల్ మీడియా ద్వారా,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తమ సేవలను ఇలాగే కొనసాగించాలని సగరుల ఐక్యతకు కృషి చేయాలని కోరారు.



## దేవరకొండ బస్టాండ్ లో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో మెగా చలివేంద్రం

దేవరకొండ ఏప్రిల్ 01 వార్త మిర్రర్ :వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ఆవరణములో మెగా చలివేంద్రం దేవరకొండ ఆర్టిసి డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ 104 ఏ ఐపీసీ లు లకుమారపు మల్లయ్య సుకన్య, బెల్లిదే మాధవి రవీందర్,గోవిందు కొండయ్య శైలజ డిస్టిక్ చైర్మన్ అర్థం రమేష్ డిస్టిక్ సెక్రెటరీ నీలా సంజీవ కుమార్ ఆర్ ఈ సి ఆలంపల్లి పద్మ వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రల సహాదేవుడు వనిత క్లబ్ అధ్యక్షులు గుమ్మడవెల్లి మహాలక్ష్మి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేదళ్ళ వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు వాసవి క్లబ్ కార్యదర్శి కొడుకుల పుల్లయ్య కోశాధికారి గార్లపాటి శ్రీనివాసులు వనిత క్ల బ్ కార్యదర్శి వీరమల్ల భాగ్యమ్మ కోశాధికారి శీల చంద్రకళ మరియు అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.